E-KABURU
# ఈ-కబురు
25-02-2025 మంగళవారం హైదరాబాద్ ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
www.ekaburu.com

రాశీ అందాల విందు 
6 లో

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం



తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బిజెపి

కెసిఆర్ అప్పలకుప్ప చేసి వెల్లారు

కెసిఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు

ఎమ్మెల్సీ ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు

2 లో

## ఫామ్‌హౌస్‌కే కేసీఆర్ పరిమితం

నరేందర్‌రెడ్డి పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటాడు

కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు

2 లో

బీఆర్ఎస్ ఎవరికి ఓటు వేయాలో బహిర్గతం చేయాలి

పోటీకి నిలపడనివారే ఎలా ప్రశ్నిస్తారు : సీఎం రేవంత్‌రెడ్డి

## 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం

2 లో

ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ రంగంలోకి

'ఆక్వా ఐ' పరికరాన్ని పంపించిన నేవీ.. కొనసాగుతున్న సహాయక చర్యలు

నాలుగైదు అడుగుల మేర బురద, నీరు చేరిక.. పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా



# ప్రతిపక్షహోదా అడిగితే వచ్చేది కాదు

### ప్రజలు ఇస్తేనే అది వస్తుంది

### జగన్ తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్

**అమరావతి, ఈ-కబురు:** ఆరోగ్యం బాగాపోయినా గవర్నర్ సభకు వచ్చి ప్రసంగిస్తే వైసీపీ అడ్డుకోవాలనుకోవటం హేయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదు ప్రజలు ఇస్తేనే వస్తుందన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ నేతలు నినాదాలు చేస్తూ.. కాసేపటికి సభ నుంచి వాకౌట్ చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. సభలో వైసీపీ వ్యవహారశైలిపై మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ.. శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యక్రమాల గురించి చెప్పారని తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పుకొచ్చారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వైసీపీకి వచ్చేదన్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని వైసీపీ గుర్తించాలన్నారు. 11 సీట్లు మాత్రమే ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హోదా వస్తుందని ఎలా ఊహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో

మిగతా 2లో



## కెసిఆర్ ఇంటర్‌నెట్ సెంటర్ ఏర్పాటు

### మానుకోట జిల్లాలో ఎమ్మెల్సీ కవిత ప్రారంభం

**మహబూబాబాద్, ఈ-కబురు:** మాజీ సీఎం కేసీఆర్ వీరాభిమాని, దివ్యాంగుడైన చిర్రా సతీశ్ జిరాక్స్ సెంటర్‌ను ఎమ్మెల్సీ కవిత సోమవారం ప్రారంభించారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగుడైన సతీశ్‌కు ఆర్థికంగా చేయూతనందించిన కవిత.. నేడు 'కేసీఆర్' ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్‌ను ఆరంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, మాజీ ఎంపీ మలోత్ కవిత పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి చెందిన

మిగతా 2లో

## మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్

**హైదరాబాద్, ఈ-కబురు:** రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు ప్రచారాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈనెల 27న తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే తేదీతో పాటు మరో

మిగతా 2లో






## గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన వైకాపా

### ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు విముఖం

### అందుకే సభకు హాజరయ్యేది లేదు

### పార్టీ నేతలతో వైకాపా అధినే జగన్ స్పష్టీకరణ

**అమరావతి, ఈ-కబురు:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన రోజే సమావేశాలను బాయ్ కాట్ చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. గవర్నర్ ప్రసంగం సమయంలో.. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినాదాలు చేసి.. ఆ తర్వాత పోడియం వద్ద నిరసన వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. అనంతరం గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే బాయ్‌కాట్ చేసి వెల్లిపోయారు.. ఇక, తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర

మిగతా 2లో



## మహిళలకు ఆర్థికసాయంపై మాటతప్పిన బిజెపి

సిఎం రేఖాగుప్తా ఆఫీసు ముందు అతిషి ధర్నా

2 లో



## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం

ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని

గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

2 లో

## మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి

ఫీజు రియంబర్స్‌మెంట్‌లో పూర్తి వివక్ష

14నెలల మీ పాలనలో

ఏ వర్గం సంతృప్తిగా లేదు

ఇదంతా వదిలి ఎమ్మెల్సీ

ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు

సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన కిషన్ రెడ్డి

2 లో





## ఎల్ఎల్‌బీసీలోకి ఉత్తరాఖండ్ ఆపరేషన్ బృందం

**హైదరాబాద్, ఈ-కబురు:** నాగర్‌కర్నూల్‌లోని శ్రీశైలం ఎడమ గట్టు కాలవ సొరంగం పైకప్పు కూలడంతో చిక్కుకుపోయిన ఎనిమిది మందిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తోంది. ఘటన జరిగి ఇప్పటికే 48 గంటల కావస్తుండటంతో సొరంగంలోపల చిక్కుకుపోయిన వారిని చేరుకునేందుకు ఆర్మీ, జాతీయ విపత్తు నిర్వహణ బృందం, నేవీ కమాండోలు, రాష్ట్ర అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే, 2023లో ఉత్తరాఖండ్ టెన్నెల్ కూలిన సందర్భంలో బాధితుల ను కాపాడిన బృందం సభ్యులు తాజాగా రంగంలోకి దిగారు. అప్పటి రెస్క్యూ

మిగతా 2లో

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం




**కరీంనగర్, ఈ-కబురు:** ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబదండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఉాగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు.

## మహిళలకు ఆర్థికసాయంపై మాటతప్పిన బిజెపి

**న్యూఢిల్లీ, ఈ-కబురు:** మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయంపై బీజేపీ ప్రభుత్వం మొదట్లోనే మాటతప్పిందంటూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, విపక్షనేత అతిషి ఆరోపించారు. ఆప్ ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి రేఖాగుప్తా కార్యాలయం ఎదుట సోమవారంనాడు నిరసనకు దిగారు. రెండ్రోజులుగా సమయం ఇవ్వాలని సీఎంని అడిగాం. ఇవ్వలేదు. ఈరోజు అసెంబ్లీ సమావేశాల సమయంలో సీఎంను కలుస్తాం. మోదీ ఇచ్చిన హామీని క్యాబినెట్ తొలిసమావేశాల్లోనే అమలు చేయాలని సీఎంను కోరాం. వాళ్లు వాగ్దాన భంగం చేశారు. మార్చి 8వ తేదీ నుంచి మహిళా సమ్మాన్ యోజన కింద రూ.2,500 తప్పనిసరిగా ఢిల్లీ మహిళలకు చేరాలని ఆశిస్తున్నాం అని అతిషి చెప్పారు. ఖాళీ ఖజానాను తమకు అప్పగించారంటూ సీఎం రేఖా గుప్తా చెప్పడంపై అతిషి మాట్లాడుతూ, పదేళ్ల తర్వాత ఆర్థికంగా బలంగా ఉన్న ప్రభుత్వాన్ని బీజేపీకి తాము అప్పగించామన్నారు. సాకుల కోసం వెతుక్కోకుండా ఇచ్చిన వాగ్దానాలను బీజేపీ నిలబెట్టుకోవాలని సూచించారు. 2015లో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఢిల్లీ మొత్తం బడ్జెట్ రూ.30,000 కోట్లు మాత్రమేనని, గత పదేళ్లలో బ్జడెట్ రూ.70,000 కోట్లకు పెరిగిందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను ఏదోసాకుతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తారని బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తాను అనుకుంటూనే ఉన్నానని అన్నారు. కాగా, దీనికి ముందు రేఖాగుప్తా మీడియాతో మాట్లాడుతూ, ఆప్ ప్రభుత్వం వెళ్తూ వెళ్తూ ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని, దీనిపై అధికారులతో సమీక్ష జరిపామని చెప్పారు. సమగ్రమైన ప్రణాళికలతో మహిళా సమృద్ధి యోజన పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు.

## భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తున్నాం

**భోపాల్, ఈ-కబురు:** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను.

# ఫామ్‌హౌస్‌కే కేసీఆర్ పరిమితం

**నిజామాబాద్, ఈ-కబురు:** ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. "నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి" అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. 'బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్లలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు. గుజరాత్‌లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు.

# 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం

**నాగర్ కర్నూలు, ఈ-కబురు:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది. నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట సమీపంలో SLBC టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్ తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజనీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హెూల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హెూల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హెూల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హెూల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది.

# మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

**హైదరాబాద్, ఈ-కబురు:** రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రొటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా..'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90? కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రాష్ట్ర విద్యావ్యవస్థకే పెనుసవాల్‌గా మారే పరిస్థితులను సృష్టిస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంవల్ల సామాన్య, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలకపార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని మీరు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మీరు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసింది.

## మొదటి పేజి తరువాయి

### ప్రతిపక్షహోదా అడిగితే వచ్చేది కాదు

వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు అని.. అది నిశ్చయం అయిపోయిందని స్పష్టం చేశారు. ఈ 5ఏళ్ళు ప్రతిపక్ష హోదా తమకు రాదని వైసీపీ మానసికంగా ఫిక్స్ అయితే మంచిదని హితవుపలికారు. హోదా అనేది సీఎం , స్పీకర్ ఇచ్చేది కాదన్నారు. వైసీపీ హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. వైసీపీ నేతలు సభకు వస్తే, ఆ పార్టీకి ఉన్న బలం బట్టి ఎంత సమయం కేటాయించాలో కేటాయిస్తారని తెలిపారు. డిప్యూటీ సీఎంగా నేనేమీ బ్రేక్ చేయడం లేదు. ఉదయం గవర్నర్‌ను ఆహ్వానించే సమయంలో నన్ను పిలిచినా ప్రోటోకాల్ కాదని నేను సున్నితంగా తిరస్కరించా. ఓట్ల శాతం గురించి మాట్లాడే వైసీపీ నాయకులు జర్మనీకి వెళ్లిపోవచ్చు. మన దేశ నిబంధనల మేరకు వారికి ప్రతిపక్ష హోదా సాధ్యం కాదని స్పష్టం చేశారు. సనాతన ధర్మం కోసం తమిళనాడు ప్రభుత్వం కూడా పోరాడుతోందన్నారు. వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు సనాతన ధర్మం బోర్డు ఉంటే తప్పా అని ప్రశ్నించారు. సనాతన ధర్మంపై మార్చి 14 న మాట్లాడతానని తెలిపారు. రాష్ట్రంలో మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. తన యూపీ పర్యటనపై వస్తున్న ఆరోపణలపై అంతగా స్పందించాల్సిన అవసరం లేదన్నారు. 'వెనక ఉండి మాట్లాడటం కాదు నేరుగా ముందుకు వచ్చి మాట్లాడాలి. నేనేంటో చూపిస్తా . రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అన్నిటికీ సిద్ధపడి రావాలని పవన్ పేర్కొన్నారు.

### గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన వైకాపా

కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం లేనందున అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది.. అసెంబ్లీకి వెళ్లినా.. వెళ్లకున్నా.. ప్రజా సమస్యల పై పోరాటం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు..నేనింకా ముప్పై ఏళ్ల పాటు రాజకీయాల్లో వుంటాను అని మరోసారి వ్యాఖ్యానించారు వైఎస్ జగన్.. నాతో పాటు వుండేవాళ్ళు నా వాళ్లు.. 2028 ఫిబ్రవరిలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఆ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలి.. పేదలకు వైసీపీ ఇచ్చిన ఇళ్ల స్థలాలు వెనక్కి తీసుకోవడం కుదరదు.. ఎక్కడైనా అలాంటి సంఘటనలు జరిగితే వారికి అండగా ఉండాలని సూచించారు..

### కెసిఆర్ ఇంటర్‌నెట్ సెంటర్ ఏర్పాటు

ఉద్యమ కారుడు చిర్ర లింగన్న కుమారుడు సతీష్. సతీశ్‌కు చిన్నప్పటి నుంచి కేసీఆర్ అంటే ప్రాణం. 2001లో టీఆర్ఎస్ స్థాపించిన నాటి నుంచి కార్యకర్తగా ఉన్నాడు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ఆర్థిక ఇబ్బందులు, అంగవైకల్యాన్ని ఎదిరించిన సతీష్ డిగ్రీ పూర్తి చేశారు. బీఆర్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. 2025 ఫిబ్రవరి 17న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా.. ఇంటర్నెట్ సెంటర్ ద్వారా తనకు స్వయం ఉపాధికి కల్పించాలని ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు. సతీష్ విజ్ఞప్తికి కవిత వెంటనే స్పందించి.. సాయం చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల్లోనే సొంతం ఖర్చులతో ఇంటర్నెట్ సెంటర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ ఇంటర్నెట్ సెంటర్‌కు కేసీఆర్ పేరును సతీశ్ పెట్టుకున్నాడు. జిల్లా పర్యటనలో భాగంగా నేడు 'కేసీఆర్' ఇంటర్నెట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇంటర్నెట్ సెంటర్ ఏర్పాటుపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. 'కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు. కార్యకర్తలకు అండగా ఉండడం కేసీఆర్ గారు మనకు నేర్పిన బాధ్యత. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త, కేసీఆర్ గారి వీరాభిమాని చిర్రా సతీష్ గారికి స్వయం ఉపాధి కల్పించడం నా బాధ్యతగానే భావించా. కార్యకర్తలు, వారి కుటుంబాలకు అన్ని రకాల మద్దతు ఇవ్వడంలో ముందుండే ఏకైక పార్టీ బీఆర్ఎస్. సతీష్ కేసీఆర్ ఇంటర్నెట్-జిరాక్స్ సెంటర్‌ను ప్రారంభించే అవకాశం నాకు కలగడం సంతోషంగా ఉందని కవిత పేర్కొన్నారు. తనకు ఇంత పెద్ద సాయం చేసిన కవితకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్, కవితలకు తన కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని చెప్పుకొచ్చాడు.

### మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్

రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈనెల 25 నుంచి 27 వరకు వైన్ షాప్స్ క్లోజ్ అవుతాయని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 25న సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వైన్ షాపులతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా మూసివేయనున్నట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్ సిటీ శివారులు మద్యం షాపులు పూర్తి బంద్ అవనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ రెండింటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మద్యం షాపులను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు గ్రామాల్లో మద్యం షాపులు మూతపడతాయి. యాదాద్రి జిల్లాలో కూడా ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు.

### ఎల్ఎల్‌బీసీలోకి ఉత్తరాఖండ్ ఆపరేషన్ బృందం

ఆపరేషన్ బృందంలోని ఆరుగురు సభ్యులు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సుమారు 13 కిలోమీటర్ల లోపలున్న పైకప్పు కూలడంతో ఎనిమిది మంది అక్కడ చిక్కుకుపోయారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారిలో నలుగురు కార్మికులు కాగా మిగతా వారు కన్‌స్ట్రక్షన్ సంస్థ సిబ్బంది. ప్రస్తుతం రెస్క్యూ బృందాలు పైకప్పు కూలిన భాగానికి 100 మీటర్ల దూరంలో ఉన్నాయి. అయితే, అక్కడ భారీగా పేరుకుపోయిన నీరు, చెల్లాచెదురుగా పడిపోయిన ఇనుప రాడ్లు, ఇతర పరికరాల కారణంగా లోపలున్న వారిని చేరుకోవడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. రబ్బర్ ట్యూబులు, చెక్కల బల్లల సాయంతో బాధితులను చేరుకునేందుకు సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. సొరంగం గోడలకు ఏర్పడిన పగుళ్ల నుంచి నీరు లోపలికి వస్తోందని కూడా సిబ్బంది తెలిపారు. నీటిని బయటకు తోడేసేందుకు అదనపు పరికరాలు అవసరమని పేర్కొన్నారు.



చికెన్, గుడ్లను ప్రదర్శిస్తున్న నిర్వాహకులు


చికెన్ కోసం బారులు తీరిన ప్రజలు

# చందానగర్ లో వెన్ కాబ్ చికెన్ అండ్ ఎగ్ మేళా

### చికెన్ కోసం బారులు తీరిన ప్రజలు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :** బర్డ్ ఫ్లూ (పక్షుల జ్వరం) పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, చికెన్ తినడం సురక్షితమని ప్రజలకు తెలిపేందుకు చందానగర్ లో సోమవారం వెన్ కాబ్ చికెన్ అండ్ ఎగ్ మేళా నిర్వహించారు. చందానగర్ లోని బిస్మిల్లా చికెన్ సెంటర్ వద్ద వేంకటేశ్వర హచరిస్ ఆధ్వర్యంలో ఈ చికెన్ అండ్ ఎగ్ మేళా నిర్వహించారు. ప్రజలకు బర్డ్ ఫ్లూ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ చికెన్, గుడ్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా చికెన్, ఎగ్ తీసుకునేందుకు ప్రజలు బారులు తిరారు. బర్డ్ ఫ్లూ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు..చికెన్ సరిగ్గా వండితే తినడం, సురక్షితమైన చికెన్,గుడ్లు తినడం వలన ఎటువంటి ప్రమాదం ఉండదని వేంకటేశ్వర హచరిస్ వెన్ కాబ్ నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో భయాన్ని పోగొట్టేందుకు, ,చికెన్ అమ్మకాలను పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

### హైదరాబాద్ మెట్రో విస్తరణకు అడ్డుపుల్ల

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు


### నిజామబాద్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సిఎం

### బిఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఒకరు కేటీఆర్ అరెస్ట్‌ను అడ్డుకుంటుంటే, మరొకరు హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిజామబాద్‌లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లడుతూ బిఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రం సహకరించకుండా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా కార్యచరణ మొదలుపెట్టింది. నిధులు కొరత ఉన్నప్పటికీ సొంత నిధులతోనైనా ముందుకు సాగేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే భూసేకరణతోపాటు మెట్రో విస్తరణకు అవసరమైన వేలకోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయి. అందులోనూ ఉచిత బస్సు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మెట్రోను విస్తరించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆధారపడక తప్పలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి . కిషన్ రెడ్డిపై చేసినవి ఆరోపణలు కాదని, తనకు బీజేపీ మంత్రులతో పరిచాయాలున్నాయని, వాళ్లే చెప్పారని రేవంత్ అనడం మాట్లడటం రాజకీయ దుమారం రేపుతోంది.నిధులు విడుదల చేసి, మెట్రో విస్తరణకు సహకరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరు వస్తుందే కానీ, బీజేపీకి రాదు అని కిషన్ రెడ్డి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ముందుకు వెళ్లకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదంటూనే తీవ్ర స్థాయిలో విమర్శించారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం రాకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు రేవంత్. యూపిలో గంగా, గుజరజాత్‌లో సబర్మతి, ఢిల్లో యమున ఇలా అనేక నదులు ప్రక్షాళన చేసిన కేంద్రానికి అదే హైదరాబాద్‌లో మూసి ప్రక్షాళన ఎందుకు కనిపించడలేదన్నారు. మూసీ సుందరీకరణకు కేంద్రం నుంచి నిధులు రాకుండా, పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కావాలనే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం సహకారం లేకుండా నిలిచిపోతున్నాయంటే దానికి ప్రధాన కారణం కిషన్ రెడ్డి మాత్రమేనని రేవంత్ ఆరోపించారు. సిఎం హోదాలో ఉండి ఓ కేంద్రమంత్రిపై అందులోనూ ఇదే రాష్ట్రానికి చెందిన సినీయర్ బిజెపి నేతపై చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. హైదరాబాద్‌లో మూసీ పరివాహక ప్రాంత ఓటర్ల ఓట్లతో గెలిచిన కిషన్ రెడ్డి అదే మూసీ అభివృద్ధిని ఎందుకు ఓర్వలేకపోతున్నారని నిప్పులు చెరిగారు రేవంత్. కేవలం ఆరోపణలు చేయడమే కాదు, అదే పార్టీకి చెందిన మంత్రులు చెప్పారని అనడం మరింత అగ్గి రాజేసింది.

# శేరిలింగంపల్లిలో బయట పడ్డ నకిలీ పట్టాల బాగోతం


అంజయ్య నగర్ పార్కు స్థలంలో వెలిసిన నిర్మాణం


GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

From
The Deputy Commissioner,
Circle-20, Serilingampally,
SLPZ Zone, GHMC.

To
The Station House Officer,
Raidurgam Police Station,
Raidurgam, Hyd.

Sir,

Sub: GHMC – SLP – Cir 20- Town Planning Section – Complaint petition of Sri Kasireddy Bhasker Reddy – Encroachment of open space – Cancellation of Building permissions for misrepresentation of facts by submitting of invalid / fabricated patta certificates – Submitted for investigation and filing criminal cases on culprits – Req – reg.

It is to submit that, Sri. Kasireddy Bhasker Reddy has filed a complaint regarding encroachment of the park place in the Anjaiah nagar, Gachibowli, Serilingampally circle-20, GHMC and requested to take action for removal encroachments, and to protect the open space.

In this connection it is to submit that, this office upon receiving the complaint inspected the site, verified the office records pertaining to the Anjaiah nagar, Gachibowli and observed that, the area is government land covered with land bearing Sy. No. 134, 136 of Gachibowli (V), Serilingampally(M), Rangareddy District. The layout was developed by the housing department and allotted patta's to people by Revenue and housing department long back.

As per the available layout it is observed that, in the layout pattern some open spaces are shown for public purpose out of which one of the open spaces is questioned here. The open space is covered with a community hall under the control of GHMC to an extent 1400 Sq Yards and there are 32 houses existing since long back. As per the complaint petition this office issued notices calling

శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పోలీసులకు చేసిన పిర్యాదు

### అంజయ్యనగర్ లో నకిలీ పట్టాలతో జీహెచ్ఎంసీ నిర్మాణ అనుమతులు

### జీహెచ్ఎంసీ పిర్యాదుతో రాయదుర్గం పోలీసు స్టేషన్ లో కేసు నమోదు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి మండల పరిధిలో నకిలీ పట్టాల బాగోతం బయటపడడం సంచలనంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన జీవో 58, 59 పట్టాలు నకిలీవి సృష్టించి అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారు. నకిలీ పట్టాల ఆధారంగా జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ నుంచి భవన నిర్మాణ అనుమతులు తీసుకున్న అక్రమార్కులు సదరు స్థలాల్లో భారీ బహుళ అంతస్థుల భవనాలు నిర్మించారు. అంజయ్య నగర్ పార్కు స్థలం కబ్జాపై జనం కోసం స్వచ్ఛంద సంస్థ చేసిన ఫిర్యాదుపై తీగ లాగితే డొంక కదిలిన చందంగా నకిలీ పట్టాల బాగోతం బయటపడింది. తీరిగ్గా కళ్లు తెరిచిన జిహెచ్ఎంసి అధికారులు ఈ విషయమై రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హౌసింగ్ బోర్డు గచ్చిబౌలి సర్వేనెంబర్ 134, 135, 136 లలో అంజయ్య నగర్ లేఅవుట్ చేసింది. లేఅవుట్ సమయంలో కాలనీ అవసరాల కోసం మిగులు స్థలాలను వదిలిపెట్టింది. కాగా కాలనీలో ఉన్న పార్కు స్థలాన్ని ఆక్రమించి కొంతమంది నిర్మాణాలు చేపడుతున్నారని జనం కోసం స్వచ్ఛంద సంస్థ శేరిలింగంపల్లి రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులకు కొన్ని నెలల క్రితం ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు సదరు స్థలంలో రెవెన్యూ అధికారులు మంజూరు చేసిన పట్టాల ఆధారంగా నిర్మాణ అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. దీంతో ఈ పట్టాలపై కోపి లాగిన జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి సదరు పట్టాలు నకిలీవని గుర్తించారు. ఈ విషయమై రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమిషనర్, హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విషయమై స్పందించిన శేరిలింగంపల్లి సర్కిల్ యంత్రాంగం అంజయ్య నగర్ లోని 32 నిర్మాణాలకు నోటీసులు జారీ చేసింది. తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను తీసుకురావాలని సూచించింది. దీనిపై 27 మంది నిర్మాణదారులు స్పందించి తమ డాక్యుమెంట్లను జిహెచ్ఎంసికి సమర్పించారు. అందులో కొన్ని గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన జీవో 58, 59 పట్టాలు ఉండడంతో వాటిని శేరిలింగంపల్లి రెవెన్యూ కార్యాలయానికి పంపించారు. వాటిని పరీక్షించిన రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించి అందులోని 4 పట్టాలు తమ కార్యాలయం జారీ చేయలేదని, సదురు పట్టాలు నకిలీవని తేల్చారు. దీంతో నకిలీ పట్టాలతో జిహెచ్ఎంసి నిర్మాణ అనుమతులు పొంది మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాయదుర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మతిస్థిమితం లేని మహిళపై లైంగిక దాడి

### ఇద్దరు వ్యక్తులు అరెస్ట్?...

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :** బస్టాప్ వద్ద ఉన్న మతిస్థిమితం సరిగ్గా లేని ఓ మహిళను ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి కిడ్నాప్ చేసి నిర్మానుశ్య ప్రాంతానికి వెళ్లి రేప్ చేసి తిరిగి రోడ్డుపై వదిలిపెట్టారు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో చోటుచేసుకుంది. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్‌రావు మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. కూకట్‌పల్లికి చెందిన ఓ మహిళా(35) మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఇంట్లో నుండి బయటకు వచ్చి మియాపూర్‌లోని పలు ప్రాంతాలు తిరుగుతూ బస్టాప్ వద్ద ఉంటుంది. ఈ నెల 21వ తేదిన మియాపూర్ క్రాస్ రోడ్డులోని బస్టాప్ వద్ద ఉన్న మహిళను అర్ధరాత్రి దాటిన తర్వాత ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి బలవంతంగా అమెను స్కూటీపై ఎక్కించుకొని బాచుపల్లి వైపు తీసుకువెళ్లారు. మహిళను స్కూటీపై కిడ్నాప్ చేయడాన్ని అక్కడే ఉన్న ఓ క్యాబ్ డ్రైవర్ గుర్తించి వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మూడు గంటల తరువాత ఐడిఏ బొల్లారం వద్ద మహిళను గుర్తించి, ఎంక్వైరీ చేయగా అమె మతిస్థిమితం సరిగ్గా లేనట్లు గుర్తించి, వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అమెపై లైంగిక దాడి జరిగినట్లు ధృవీకరించడంతో పోలీసులు కిడ్నాప్ అండ్ రేప్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 23వ తేదిన మహిళను కిడ్నాప్ చేసి రేప్ చేసిన ఇద్దరు నిందితులు పాత నేరస్థులు బాలకుమార్(25), మహేష్(24)లను అదుపులోకి తీసుకున్నారు. సదరు మహిళను అదేరోజు రాత్రి మియాపూర్ బస్టాప్ నుండి అలియాపురం తండా సమీపంలోని తీసుకువెళ్లి అక్కడ రేప్ చేసి వదిలేసినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకు న్నారు. దీంతో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలి ంచినట్లు ఏసీపీ తెలిపారు. నిందితుడు బాల కుమార్ చందా నగర్‌లోని శాంతి నగర్‌లో ఉంటూ దొంగ తనా లకు పాల్పడుతున్నాడు. ఇతనిపై స్నాచింగ్, రాబరీ, ఇండ్లలో దొంగతనాలు వంటి 8 కేసులు ఉన్నాయి. మెద క్ జిల్లా గుడ పెద్దాపూర్ గ్రామానికి చెందిన మహేష్ పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనిపై ఒక మర్డర్ కేసు, ఒక దొంగతనం కేసు ఉందని పోలీసులు తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న మియాపూర్ ఏసీపీ తదితరులు

# మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

### తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్:** మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్? రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజలింగమూర్తి పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్?రావుతో కలిపి ఆరుగురికి నోటీసులను జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు పరిధి లేకున్నా పిటిషన్‌ను విచారణకు స్వీకరించిందని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని కేసీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి గత వారం హత్యకు గురయ్యాడు. విచారణ సందర్భంగా ఈ విషయం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెందిన తర్వాత ఇక ఆ పిటిషన్‌ను ఎలా విచారిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్‌ను విచారించొచ్చని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పును చదివి వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల లక్షా 30వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్న విషయాన్ని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పీపీ వాదించారు. ఇందులో ప్రజాప్రయోజనం ఉన్న దృష్ట్యా పిటిషన్‌ను విచారించొచ్చని పీపీ వాదించారు. గతంలో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం జిల్లా కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదని ఆ ఉత్తర్వులను కొట్టివేయాలని కేసీఆర్, హరీశ్? రావు తరఫు న్యాయవాది కోరారు. ఈ మేరకు హైకోర్టు తీర్పును చదివి వినిపించారు. రాజలింగమూర్తి ఫిర్యాదును భూపాలపల్లి లోయర్ కోర్టు కొట్టివేయగా ఫిర్యాదుదారు జిల్లా కోర్టును ఆశ్రయించారని ఈ పిటిషన్‌పై తీర్పును పున పరిశీలించాలని జిల్లా కోర్టు కింది కోర్టును ఆదేశించి ఉండాల్సిందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

# చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా..?

### కెసిఆర్‌పై బురదజల్లడమే కాంగ్రెస్ పనా

### తెలంగాణ విముక్తి తరహాలో కాంగ్రెస్ విముక్తి

### కెసిఆర్ ఎత్తిన పిడికిలితోనే ఇది సాధ్యం

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెల్లడి



**నిజామాబాద్:** తెలంగాణకు విముక్తి దక్కినట్లే కాంగ్రెస్ పాలన నుంచి ముక్తి కలగాల్సి ఉందని బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ ఆగమయ్యిందని అన్నారు. అభివృద్ధి వెనక్కి పోయిందన్నారు. ఆరు గ్యారెంటీలతో మభ్య పెట్టిన నేతలకు ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమని అన్నారు. మళ్లీ తెలంగాణను గాడిలో పెట్టడం కెసిఆర్‌తో మాత్రమే సాధ్యమని అన్నారు. ఇప్పుడు కెసిఆర్ యుద్ధం మొదలు పెట్టారని, ఆయన ఏ పని మొదుల పెట్టినా విజయం సాధించే వరకు వదలరని ఆమె ఆర్ఎన్ఎతో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ పురోగించినట్లే దేశం కూడా ముందుకు సాగాల్సి ఉందన్నారు. మోడీ పదేళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసి గుర్తింపు తీసుకుని వచ్చారని అన్నారు. తెలంగాణ బ్రాండ్ క్రియేట్ చేశారని అన్నారు. కానీ నేటి రేవంత ప్రభుత్వం కేసీఆర్‌పైనా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల విమర్శలను రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సింహం లాంటిదని ప్రజల గుండెల్లో ఎప్పుడు రారాజుగా నిలుస్తుందన్నారు. ఆనాటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలే తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. తెలంగాణ రైతాంగం కోసం కాళేశ్వరం లాంటి భారీ సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి, కోటి ఎకరాలకు సాగునీరు అందించిందని అన్నారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా వినియోగించుకోలేని నేతలు పాలకులుగా ఉన్నారని అన్నారు. రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తూ రైతన్నలకు అన్నం పెట్టిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం రైతాంగానికి సున్నం పెడుతుందని ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా మండిపడ్డారు. ఏటా కోటి ఉద్యోగాలు అంటూ మభ్యపెట్టి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని మోఈపై విమర్శలు గుప్పించారు. ఈ విషయాలపై బీజేపీ నేతలను గ్రామాల్లో నిలదీయాల్సిన బాధ్యత తమ కార్యకర్తలపై ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టను ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మిచిందని, దీన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్ష నేతలు ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ పూర్తికావడంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఇదే మల్లన్న సాగర్ నుంచి నిజాంసాగర్‌కు కాళేశ్వరం జలాలను మళ్లించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కెసిఆర్ ప్రణాళికలు రచించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల నిజామాబాద్ కూడా లబ్ది పొందుతుందని భావించారని అన్నారు. ప్రాజెక్టను పూర్తిచేసి తెలంగాణ రైతులకు గోదావరి జలాలతో పంటలు పండేవిధంగా చూశారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశంలో ఎక్కడా జరగడం లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక పనులు చేసినప్పటికీ తెలంగాణలోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషం చిమ్మే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. తెలంగాణను అవమానించిన, నిధులు ఇవ్వకపోవడాన్ని రాష్ట్రంలోని బీజేపీ నేతలు అధిష్ఠానాన్ని ఎందుకు నిలదీయడం లేదని కవిత ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల జిల్లా వ్యవసాయరంగ ముఖచిత్రం మారిందని అన్నారు. రూ.300 కోట్లతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ కాలువలను ఆధునికీ కరించామని అన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 22 ద్వారా రూ.1500 కోట్లతో నాలుగు నియోజక వర్గాలకు 1 లక్ష 82 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు చేపట్టామని అన్నారు. మంజీరాపై రూ.476 కోట్లతో నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశామన్నారు. ఇలా జిల్లాను వ్యవసాయ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని అన్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ప్రజల పక్షాన పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం ఏ ఒక్కరికీ లేకపోయిందన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన కాకుండా దేశ ప్రజల సమస్యలపైన టీఆర్ఎస్ కేంద్రంనైన, ప్రధాని నరేంద్రమోదీనైనా నిలదీసేందుకు వెనకాడబోమని కవిత అన్నారు.

## ఆనందమే అసలు సిసిలు ఐశ్వర్యం

**తిరుమల:** సంతోషంగా ఉండటమనేది ఎంతో అవసరం. ఎంత సంపాదించానే దానికన్నా మనం ఎంత సంతోషంగా ఉన్నామన్నదే ముఖ్యం. మనం ఎంత సంపాదించామనే దానిపై ఇది ఆధారపడి ఉండదు. సంతోషమన్నది మన మానసిక ప్రవర్తనను బట్టి ఉంటుంది. మనస్సులో ఆనందంగా ఉండాలన్న సంకల్పం ఉంటే అందుకు అడుగు పడుతుంది. ప్రతి విషయానికి ఆందోళన చెందితే...డబ్బు, స్వార్థం కోసం తంటాలు పడితే ఆనందం ఆవిరైపోయింది. ఎన్ని ఆధునిక పరికరాలు మన వద్ద ఉన్నాయనే దానిపైనా ఉండదు. అవసరాన్ని బట్టి భారమైన విషయాల్ని తేలిగ్గా భావించాలి. జీవితంలో చేసిన తప్పులన్నీ క్షమించేయాలి. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగవులు మానాలి. మనం మానవ మాత్రులమని గుర్తించాలి. బాధ కలిగించే సంఘటనలు జీవితంలో ఎన్నో జరుగుతాయి. పగలు, ప్రతీకారాలు సంతోషాన్నివ్వవు. పగ అంటే తలపై ఎంతో భారంతో ఒక కొండ పైకి ఎక్కుతున్నట్టే! బరువంతా దింపుకొంటే కొండ ఎక్కడం తేలిక. అవసరాన్ని బట్టి మన డబ్బు, శారీరక శ్రమ, మానసిక శ్రమ, మన సమయాన్ని ఇతరులకివ్వాలి. ఇతరుల విజయం, సంతోషం కోసం పాటుపడాలి. అనాథలకు సేవ చేయడంలో సంతోషం దాగి ఉంటుంది. 'సొంత లాభం కొంత మానుకు పొరుగు వానికి తోడు పడవోయ్... అన్న గురజాడ మాటలను చేతల్లో చూపెడితే సంతోషం జాడ తెలుస్తుంది. ఇతరులు సంతోషం కోసం చెట్టు ఫలాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం ఆవు పాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం నది నీరిస్తూ ప్రవహిస్తుంది. అందుకే, ఇతరులు సంతోషం కోసం కొంతైనా మనిషన్న వాడు కృషిచేయాలి. అప్పుడే మానవ జన్మకు సార్థకత కలుగుతుంది.

# రెండేళ్లు పూర్తి చేసుకున్న రాష్ట్ర గవర్నర్





### వివాద రహితుడుగా జస్టిస్ అబ్దుల్ నజీర్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ రెండేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్నారు. 2023 ఫిబ్రవరి 24న ఆయన ఏపి గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఆయన చేత ఆనాటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు ప్రతిపక్షనేత చంద్రబాబు, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏపీకి మూడో గవర్నర్‌గా సయ్యద్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు. కర్ణాటకకు చెందిన అబ్దుల్ నజీర్.. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేయకుండానే.. దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రమోట్ అయిన మూడో న్యాయమూర్తిగా నజీర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 జనవరిలో పదవీ విరమణ చేసిన ఆయన ఫిబ్రవరి మాసాంతానికి ఒక రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేయటం విశేషం. ఆనాటి ఏపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్థానంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమితులయ్యారు. అప్పటి వరకు రాష్ట్ర గవర్నర్‌గా కొనసాగిన బిశ్వ భూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమితులు కావడంతో నజీర్ ప్రమాణం చేశారు. గత రెండేళ్లుగా నజీ÷– వివాద రహితుడిగా పేరు సంపాదించుకున్నారు. ప్రబుత్వ కార్యక్రమాల్లో ఏనాడూ తలదూర్చలేదు. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లపై విమర్శలు వస్తున్న క్రమంలో ఇక్కడ మాత్రం నజీర్ ప్రశాంతంగా ఉంటూ...తన విధుల్లో నిమగ్నమయ్యారు. 1958 జనవరి 5న కర్ణాటకలోని బెలువాయిలో జన్మించిన అబ్దుల్ నజీర్.. మంగళూరులో న్యాయవిద్యను అభ్యసించారు. 1983లో కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 2003 మే నెలలో కర్ణాటక హైకోర్టు అడిషనల్ న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత అదే హైకోర్టులో పర్మినెంట్ న్యాయమూర్తిగా అవకాశం చేజిక్కించుకున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తూనే 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పదోన్నతి లభించింది.

# షెడ్యూల్ వచ్చేసింది

### ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

### మార్చి 3న నోటిఫికేషన్, 20న ఎన్నికలు

### మార్చి 10 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

### మార్చి 20న పోలింగ్, ఓట్ల లెక్కింపు




**హైదరాబాద్:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్?లు బీఆర్?ఎస్? నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా సహన్ ఎమ్?ఐఎమ్? నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం ముగుస్తోంది. మహమ్మూద్ ఆలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్నుగుస్తోంది

## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

### ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి

### నీటి పంపకాలపై కేఆర్‌ఎంబీ వెల్లడి

### కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ – జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

## ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీలోని ఐదుగురు, తెలంగాణలోని ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. మార్చి 20వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాశ్ రెడ్డి, మల్లేశం ఎగ్గే, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెందీ.. ఏపీలో కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరచూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, యనమల రామకృష్ణుడు పదవీకాలం మార్చి 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల ఎన్నికలకు ఈసీ షెడ్యూల్‌ను ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. 11వ తేదీన స్క్రుటినీ ఉంటుంది. మార్చి 13వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువునిచ్చారు. ఇక మార్చి 20 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కౌంటింగ్ చేపడతారు. మార్చి 24వ తేదీలోపు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

## రైతుల కష్టాలు చూస్తుంటే బాధేస్తుంది

### రైతుల కష్టాలపై కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర : హరీశ్‌రావు

**హైదరాబాద్:** రాష్ట్రంలో రైతుల కష్టాలు చూస్తుంటే బాధ కలుగుతుందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న మహబూబాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ కోసం పోలీసులు టోకెన్లు జారీ చేస్తే.. నేడు జగిత్యాలలో రైతులు పాస్ బుక్కులు, ఆధార్ కార్డులు క్యూలో పెట్టిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని రైతుల కన్నీళ్ల కడగండ్లను కాంగ్రెస్ సర్కార్ పునరావృతం చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో రైతే రాజుగా ఉన్న తెలంగాణలో రైతన్నను నట్టేట ముంచి, నడి రోడ్డు మీదకు తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని హరీశ్‌రావు విమర్శించారు. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. యూరియా కోసం రైతులు మండుటెండల్లో తంటాలు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్ అని దగా చేసి, రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కంట నీరు పెట్టిస్తున్నరని అన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

**హైదరాబాద్:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్‌నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు.





## బంగారం కొత్త రేటు, ఈ రోజు ధరలివే..

**ఈ-కబురు,**బంగారం ధరలు బ్రేకుల్లేని బండిలా.. దూసుకెల్తూనే ఉంది. ఆదివారం స్థిరంగా ఉన్న పసిడి ధరలు మళ్ళీ పెరుగుదల దిశగా సాగాయి. దీంతో నేడు (ఫిబ్రవరి 24) గోల్డ్ రేటు మళ్ళీ పెరిగింది. ఈ కథనంలో దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయనే విషయం తెలుసుకుందాం.హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై వంటి ప్రాంతాల్లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 80,550 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 87,870 వద్ద నిలిచాయి. నిన్న స్థిరంగా ఉన్న గోల్డ్ రేటు.. ఈ రోజు రూ. 100 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 100 (24 క్యారెట్స్ 10గ్రా) పెరిగింది.చైన్నైలో కూడా బంగారం ధరలు రూ. 100 పెరిగింది. దీంతో ఇక్కడ 10గ్రా 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 80,550 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,870 వద్ద ఉంది. చెన్నైలో కూడా నిన్న పసిడి ధరలు స్థిరంగా ఉన్నాయి.దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు రూ. 80,690 (10గ్రా 22 క్యారెట్స్), రూ. 88,020 (10గ్రా 24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే.. ఈ రోజు ధరలు వరుసగా రూ. 90, రూ. 100 ఎక్కువ. అంతే కాకుండా.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. ఢిల్లీలో గోల్డ్ రేటు ఎక్కువగానే ఉంది.

**వెండి ధరలు**

బంగారం ధరలు మాదిరిగానే.. వెండి ధరలు కూడా పెరుగుదల వైపు అడుగులు వేసాయి. దీంతో ఈ రోజు (ఫిబ్రవరి 24) కేజీ సిల్వర్ రేటు రూ. 1000 పెరిగి, రూ. 1,08,000 వద్దకు చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు దాదాపు ఒకేలా ఉన్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం కేజీ వెండి రేటు రూ. 1,01,000 వద్ద ఉంది.




## ఎయిర్‌టెల్ కొత్త ఆఫర్.. ప్రముఖ ఓటీటీ ఫ్రీ

**ఈ-కబురు,**ఎయిర్‌టెల్ తమ కస్టమర్లకు కొత్త ఆఫర్ ప్రకటించింది. యాపిల్ టీవీం, యాపిల్ మ్యూజిక్ సేవలను అందించడానికి భారతీ ఎయిర్‌టెల్, యాపిల్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. రూ.999తో ప్రారంభమయ్యే ప్లాన్లపై హెూమ్ వై-ఫై వినియోగదారులందరికీ యాపిల్ టీవీ ం కంటెంట్ ఉచితంగా లభిస్తుందని ఎయిర్‌టెల్ ఒక ప్రకటనలో తెలిపింది.ఇదే కాకుండా రూ .999 నుండి ప్రారంభమయ్యే ప్లాన్లపై పోస్ట్‌పెయిడ్ యూజర్లు యాపిల్ టీవీ ం సదుపాయాన్ని పొందవచ్చు. 6 నెలల పాటు యాపిల్ మ్యూజిక్‌ను ఉచితంగా ఆస్వాదించవచ్చు. ఇందులో భారతీయ సంగీతంతోపాటు విదేశీ మ్యూజిక్ లిస్టింగ్ కూడా ఉంటుంది. ఎలాంటి కస్టమర్లు ఈ ప్రయోజనాన్ని పొందబోతున్నారు.. ఇందు కోసం వారు ఏ రీఛార్జ్ ప్లాన్ ను ఎంచుకోవాలో తెలుసుకుందాం.

**యాపిల్ మ్యూజిక్ ఉచిత సబ్‌స్క్రిప్షన్**

ఈ భాగస్వామ్యం కింద వినియోగదారులు యాపిల్ టీవీంలోని అన్ని ఒరిజినల్ సిరీస్‌లు, సినిమాలను ఎటువంటి ప్రకటనలు లేకుండా యాక్సెస్ చేయవచ్చు. వీటిలో టెడ్ లాస్సో, సెవెరెన్స్, ది మార్నింగ్ షో, స్లో హార్స్, సిలో, ష్రింకింగ్, డిస్‌క్లయిమర్ వంటి అవార్డ్ విన్నింగ్ హిట్ సిరీస్‌లు ఉన్నాయి. వీటితో పాటు వోల్ఫ్స్, ది గోర్జ్ వంటి కొత్త సినిమాలు కూడా ఉన్నాయి. ఇది కాకుండా వినియోగదారులకు 6 నెలల పాటు యాపిల్ మ్యూజిక్ సర్వీస్ కూడా ఉచితంగా లభిస్తుంది. యాపిల్ టీవీం, యాపిల్ మ్యూజిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రత్యేకంగా చెల్లించాల్సిన అవసరం లేదు.

**బెనిఫిట్స్ ఈ ప్లాన్లలో..**


రూ.1,099, రూ.1,599, రూ.3,999 ఎయిర్టెల్ వైఫై ప్లాన్లను ఎంచుకున్న వారికి వరుసగా 350కి పైగా టీవీ ఛానళ్లు, 200 ఎంబీపీఎస్, 300 ఎంబీపీఎస్, 1 జీబీపీఎస్ స్పీడ్ లభిస్తుంది. ఈ కొత్త ఆఫర్‌తో ఎయిర్‌టెల్ ఎంటర్‌టైన్మెంట్ పోర్ట్‌ఫోలియో మరింత బలంగా మారింది. ఇది ఇప్పటికే అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్, జీ5, జియో హాట్‌స్టార్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. దేశంలో డిజిటల్ కంటెంట్ అందించే పెద్ద సంస్థలలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.



## యాపిల్ తయారీ ప్లాంట్ అమెరికాకు తరలింపు

యాపిల్ సీఈఓ టిమ్ కుక్ మెక్సికోలోని సంస్థ తయారీ యూనిట్‌ను అమెరికాకు తరలించే యోచనలో ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కుక్ మెక్సికోలో రెండు ప్లాంట్లను నిలిపివేశారని, దానికి బదులుగా అమెరికాలో ఉత్పత్తులను తయారు చేస్తారని అమెరికా గవర్నర్ల సమావేశంలో ట్రంప్ పేర్కొన్నారు. పెరుగుతున్న టారిఫ్ ఒత్తిళ్లు, కొనసాగుతున్న అమెరికా-చైనా వాణిజ్య వివాదానికి ప్రతిస్పందనగా ఈ మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కొందరు భావిస్తున్నారు.అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల టిమ్ కుక్ ట్రంప్‌తో వైట్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. చైనాలో యాపిల్ తన తయారీ ప్లాంట్ నుంచి భారీగానే వివిధ దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. అందులో కొంతభాగం అమెరికాకూ ఎగుమతి అవుతోంది.

# టారిఫ్‌లు, ప్రపంచ మార్కెట్లపై దృష్టి







### క్యూ4 జీడీపీ గణాంకాలు కీలకం

### బుధవారం 'మహాశివరాత్రి' సెలవు

### ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులే

### మరోసారి ఆటుపోట్లు తప్పకపోవచ్చు

### దేశీ స్టాక్ మార్కెట్ల ట్రెండ్‌పై నిపుణుల అంచనాలు

**ఈ-కబురు, ముంబై:** ప్రధానంగా ప్రపంచ పరిణామాలు ఈ వారం దేశీ స్టాక్ మార్కెట్లలో ట్రెండ్‌ను నిర్దేశించనున్నాయి. బుధవారం (26న) మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మార్కెట్లు పనిచేయవు. దీంతో ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులకే పరిమితంకానుంది. ఇటీవల దేశీ స్టాక్ మార్కెట్లు భారీ అమ్మకాల కారణంగా నేలచూపులకే పరిమితమవుతున్నాయి. ఈ బాటలో మరోసారి ఆటుపోట్లు చవిచూడనున్నట్లు మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**చైనా ఎఫెక్ట్**

యూఎస్ టారిఫ్‌లు తదితర పాలసీ నిర్ణయాలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు వంటి అంశాలు దేశీయంగా సెంటిమెంటును ప్రభావితం చేయనున్నట్లు మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వెల్త్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్ హెడ్ సిద్ధార్థ ఖేమ్కా పేర్కొన్నారు. కొద్ది నెలలుగా మార్కెట్లు దిద్దుబాటు ధోరణిలో సాగుతున్నాయి. దీంతో మార్కెట్లు ఎక్కడ టర్న్‌అరౌండ్ అయ్యేదీ అంచనా వేయడం కష్టమేనని విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల మరోసారి చైనా మార్కెట్లవైపు విదేశీ ఇన్వెస్టర్లు దృష్టి పెట్టినట్లు పేర్కొంటున్నారు. ఫలితంగా దేశీ మార్కెట్లలో అమ్మకాలు కొనసాగుతున్నట్లు తెలియజేశారు. దీంతో పలువురికి ఆదాయపన్ను ఉపశమనాన్ని కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్, వడ్డీ రేట్లకు కీలకమైన రెపోలో 0.25 శాతం కోత పెట్టిన ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష పెద్దగా ప్రభావం చూపలేకపోయినట్లు ప్రస్తావించారు.

**వారాంతాన...**

గత కేలండర్ ఏడాది(2024) చివరి త్రైమాసికంలో దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు శుక్రవారం(28న) వెల్లడికానుంది. అక్టోబర్-డిసెంబర్(క్యూ4)లో దేశ జీడీపీ పురోగతి గణాంకాలు విడుదలకానున్నాయి. జులై-సెప్టెంబర్(క్యూ3)లో జీడీపీ 5.4 శాతం వృద్ధి చూపింది. మరోపక్క యూఎస్ క్యూ4 జీడీపీ రెండో అంచనాలు 27న వెలువడనున్నాయి. ముందస్తు అంచనాలు 2.3 శాతం వృద్ధిని సంకేతించాయి. గత మూడు త్రైమాసికాలలో ఇది తక్కువకాగా.. క్యూ3లో 3.1 శాతం పురోగతి నమోదైంది. ఇదే రోజు జనవరి నెలకు యూఎస్ కీలక ద్రవ్యోల్బణ గణాంకాలు, డ్యురబుల్ గూడ్స్ ఆర్డర్లు, వ్యక్తిగత ఆదాయం, వ్యయాలు తదితర గణాంకాలు సైతం వెల్లడికానున్నాయి. ఇన్వెస్టర్లు గ్లోబల్ అంశాలపైనా దృష్టి పెట్టనున్నట్లు జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసె స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయిర్ తెలియజేశారు.గత వారమిలా..గత వారం(17%-%21) దేశీ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోవారంలోనూ డీలా పడ్డాయి. అమ్మకాలు ఊపందుకోవడంతో సెన్సెక్స్ నికరంగా 628 పాయింట్లు(0.85 శాతం) క్షీణించి 75,311 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 133 పాయింట్లు(0.6 శాతం) నీరసించి 22,796 వద్ద స్థిరపడింది. అయితే బీఎస్ఈ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్సులు 1.6 శాతం, 1 శాతం చొప్పున బలపడటం గమనార్హం!

**ఇతర అంశాలు**

రష్యా%-% ఉక్రెయిన్ యుద్ధం సంబంధిత వార్తలు, ముడిచమురు ధరలు, డాలరుతో మారకంలో రూపాయి తీరు సైతం దేశీయంగా సెంటిమెంటును ప్రభావితం చేయనున్నట్లు ఖేమ్కా పేర్కొన్నారు. దేశీ మార్కెట్లలో బలహీన సెంటిమెంటు నేపథ్యంలో ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించనున్నట్లు వినోద్ అభిప్రాయపడ్డారు. కార్పొరేట్ ఆర్జన మెరుగుపడటం, గ్లోబల్ లిక్విడిటీ, కరెన్సీ నిలకడం వంటి సానుకూల పరిస్థితులు నెలకొనేవరకూ మార్కెట్లు కన్సాలిడేట్ అయ్యే వీలున్నట్లు నిపుణులు వివరించారు. యూఎస్ విధిస్తున్న టారిఫ్‌లపై ఆందోళనలు దేశీ మార్కెట్లతోపాటు.. పలు ఇతర మార్కెట్లను సైతం ప్రభావితం చేయనున్నట్లు కొటక్ సెక్యూరిటీస్ ఈక్విటీ రీసెర్చ్ హెడ్ శ్రీకాంత్ చౌహాన్ తెలియజేశారు. సమీప భవిష్యత్‌లో టారిఫ్ వార్తలు ట్రెండ్‌ను నిర్దేశించవచ్చని అంచనా వేశారు. యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు కీలక భాగస్వామ్య దేశాలను ప్రభావితం చేయనున్నట్లు మాస్టర్ ట్రస్ట్ గ్రూప్ డైరెక్టర్ పునీత్ సింఘానియా పేర్కొన్నారు. దీనికితోడు దేశీయంగా కార్పొరేట్ ఫలితాలు కొంతమేర నిరాశపరుస్తున్నట్లు తెలియజేశారు.

## వడివడిగా ఇక అమరావతి అడుగులు

**అమరావతి:** అమరాతి విషయంలో సిఎం జగన్ తప్పటడుగులు వేశారని కోర్టులు, కేంద్రం చెప్పినా జగన్ ప్రభుత్వం మాత్రం తప్పుదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడంతో రాజధాని అన్నదఇ లేకుండా ఆంధ్రప్రదేశ్ ఐదేళ్ల పాటు అంధకారంలో మగ్గింది. ఇది ఓ మూర్ఖ చక్రవర్తి కారణంగానే ఇలా జిగిందని చెప్పుకోవాలి. విశాఖ రాజధాని అని చెబుతూ వచ్చి ప్రజలు నమ్మించే ప్రయత్నంలో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారు. అధికారంలోకిరాగానే ఐదేళ్ల క్రితమే ఆ పని చేసివున్నా ఈ పాటికి ఎపికి ఓ రాజధాని అనేది ఉండేది. విశాఖను కూడా రాజధాని చేసుకుంటే అడ్డుకునే వారు ఉండేవారు కాదు. కానీ మూడు రాజధానుల పేరుతో ఆడిన నాటకాలు ఎపి పురోభివృద్ధిని పూర్తిగా దెబ్బతీసాయి. రాజధాని అన్నది లేకుండా చేశాయి. అందుకే దానిని సరిదిద్దు కోవాలని అధికార టిడిపి సంకల్పించింది. కేంద్రం కూడా నిధులు సమకూరుస్తోంది. చంద్రబాబు రాకతో మళ్లీ అమరావతి పనుల్లో వేంగ పుంజుకుంది. పనులు ప్రారంభించడానికి ముమూర్తం కూడా కుదిరింది. త్వరగా పూర్తి చేయాలనే వివిధ పార్టీల నేతలు అభిప్రాయ పడుతున్నారు. గత ఐదేళ్ల పాలపా కాలంలో జగన్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానులతో ప్రజలను గందరగోళంలోకి నెట్టేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి దోహదపడి ఉంటే బాగుండేది. అమరావతికి సంబంధించి చంద్రబాబు నాయుడు పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. ఈ విషయాన్ని తేలికగా తీసు కోవద్దన్నారు. రాజధాని లేని రాజ్యం లాగా ఆంధ్ర పద్రేవ్ కొనసాగడం ఎంతమాత్రం సరికాదన్నారు. గత ప్రభుత్వంపై కక్షతో ఇలాంటి కీలక విషయంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల భవిష్యత్‌ను అంధకారంలో పడేశాయని బాబు అన్నారు. అమరావతి కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచారు. రాజధానిగా తాము అమరావతికి కట్టుబడి ఉంటామని అన్ని పార్టీల నేతలు అన్నారు. అమరావతిని పక్కన పెట్టడంతో ఎపికి పెట్టుబడులు వెనక్కి పోయాయని టిడిపి నేతలు అన్నారు. రైతుల ఆందోళనతో జై అమరావతి నినాదం హోరెత్తినా జగన్ ఊనాడు ప్యాలెస్ నుంచి బయటకు రాలేదు. అమరావతే తమ అంతిమ లక్ష్యం అంటూ అక్కడి రైతులు, మహిళలు, కూలీలు .

# ఇన్ఫోసిస్ యూటర్న్.. లేఆఫ్‌లపై దూకుడు తగ్గించిన ఐటీ దిగ్గజం

**ఈ-కబురు,**ఉద్యోగుల తొలగింపులపై దేశీయ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ దూకుడు తగ్గించింది. ఉద్యోగులు నేర్చుకోవడానికి ఇంకా ఎక్కువ సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ తన రాబోయే ఉద్యోగుల మదింపులను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయం సరికొత్త ఎత్తుగడ అని, ఇటీవలి తొలగింపుల నుండి దృష్టిని మరల్చడానికి కంపెనీ ప్రయత్నిస్తోందని ఎంప్లాయిూ వెల్ఫేర్ గ్రూప్ నాజెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిూస్ సెనేట్ ఆరోపించింది.

**తొలగింపుల నేపథ్యం**

ఇన్ఫోసిస్ ఫిబ్రవరి 7న 700 మంది ఉద్యోగులను తొలగించింది. వీరిలో ప్రధానంగా 2022 ఇంజనీరింగ్ బ్యాచ్‌కు చెందిన ఫ్రెషర్స్ ఉన్నారు. వీరు ఇప్పటికే ఆన్‌బోర్డింగ్‌లో రెండు సంవత్సరాల ఆలస్యాన్ని ఎదుర్కొన్నారు. అంతర్గత మదింపుల ఆధారంగా ఈ తొలగింపులు జరిగినట్లు సమాచారం. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి సదరు ఉద్యోగులకు మూడు అవకాశాలు ఇచ్చినట్లు కంపెనీ చెబుతోంది. అయితే తొలగింపునకు గురైన ఉద్యోగులు దీనిని ఖండిస్తున్నారు. అసెస్ మెంట్ సిలబస్ ను మధ్యలోనే మార్చారని, ముందస్తు సమాచారం లేకుండానే చాలా మందికి తొలగింపు నోటీసులు




వచ్చాయని ఆరోపిస్తున్నారు.

**ఎన్‌ఐటీఈఎస్ స్పందన..**

ఇన్ఫోసిస్ చర్యలను విమర్శిస్తూ, తొలగింపులు కార్మిక హక్కుల ఉల్లంఘనగా ఎన్‌ఐటీఈఎస్ అభివర్ణించింది.. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతూ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసింది. ఎన్‌ఐటీఈఎస్ అధ్యక్షుడు హర్ప్రీత్ సింగ్ సలూజా మాట్లాడుతూ, మదింపులను ఆలస్యం చేయాలని తీసుకున్న ఆకస్మిక నిర్ణయం తొలగింపులపై మరింత వివాదం కొనసాగకుండా కప్పిపుచ్చుకోవడానికేనని విమర్శించారు.

**ఇన్ఫోసిస్ సమర్థన**

ఉద్యోగులకు అదనపు ప్రిపరేషన్ సమయాన్ని అందించడమే లక్ష్యంగా మదింపులను వాయిదా వేస్తున్నట్లు ఇన్ఫోసిస్ పేర్కొంది. కంపెనీ తమ అన్ని కార్యకలాపాలలో సమ్మతి, పారదర్శకతను పాటించడంలో తమ నిబద్ధతను నొక్కి చెప్పింది. ఇన్ఫోసిస్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ షాజీ మాథ్యూ మాట్లాడుతూ.. కంపెనీ కార్మిక శాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, వారి విచారణలకు సహకరిస్తూ అవసరమైన సమాచారాన్ని అందిస్తోందని తెలిపారు.

**ఉద్యోగులపై ప్రభావం..**

మదింపులను నిరవధికంగా వాయిదా వేయడం చాలా మంది ఉద్యోగులను వారి భవిష్యత్తుపై మరింత అనిశ్చితికి గురిచేసింది. ఆయా అంశాల్లో నిపుణులతో అదనపు శిక్షణ, ఇతర సహకారం అందిస్తామని కంపెనీ హామీ ఇచ్చినప్పటికీ, ఉద్యోగులకు మాత్రం ఆందోళన తొలగడం లేదు. ఉద్యోగుల తొలగింపు, మదింపుల వాయిదాతో తలెత్తిన వివాదం భారత ఐటీ రంగంలో ఉద్యోగ భద్రతపై దేశవ్యాప్తంగా చర్చలకు దారితీసింది.

న్యూఢిల్లీ: ఆదివారం దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ ఘోర పరాజయం పాలవటంపై రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ స్పందించారు. స్టార్ బ్యాటర్ బాబర్ ఆజామ్ నిర్వాకంతోనే ఈ దుస్థితి దాపురించిందని, పాక్ క్రికెట్‌కు అతను ఏ మాత్రం రోల్ మోడల్ కాదని, అతను ఓ ఫ్రాడ్ అని అక్తర్ మండిపడ్డాడు. బాబర్ స్లో బ్యాటింగ్ వల్లనే పాక్ చిత్తుగా ఓడిందని చెప్పుకొచ్చారు. నిజానికి, పాకిస్థాన్ క్రికెట్ టీమ్ గురించి మాట్లాడాలని కూడా లేదని, కేవలం డబ్బులిస్తున్నారు కాబట్టే మాట్లాడుతున్నానని చిరాకు పడ్డాడు. దయచేసి.. పాక్ ప్రేక్షకులు ఇకనైనా బాబర్‌ను కోహ్లీతో పోల్చటం ఆపేయాలని, వీరిద్దరికీ నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని సెటైర్ వేశాడు.

## బాబర్ ఓ ఫ్రాడ్



## ఐసీసీ ట్రోఫీపై.. ఉగ్రదాడి..!

న్యూఢిల్లీ: పాకిస్థాన్‌లో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీపై ఉగ్రదాడి జరిగే ప్రమాదముందనే వార్తలు ట్రోఫీకి హాజరైన దేశాలకు వణుకు పుట్టిస్తున్నాయి. పాకిస్థాన్‌లోని విదేశీ క్రీడాకారులను.. తెహ్రీక్ ఈ తాలిబాన్ పాకిస్థాన్, ఐఎస్ఐఎస్, బలూచిస్థాన్‌కు చెందిన ఇతర ఉగ్రవాద గ్రూపులు కిడ్నాప్ చేయాలని ప్లాన్ వేయటంతో విదేశీ క్రికెటర్లకు భద్రతను భారీగా పెంచారు. ముందునుంచీ ఇదే కారణం చెబుతూ.. భారత్ తమ జట్టును పాకిస్థాన్ పంపటానికి నిరాకరించటంతో భారత్పాక్ మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతున్నాయి. తాజా హెచ్చరికల నేపథ్యంలో ఐసీసీ ట్రోఫీలోని మిగిలిన మ్యాచ్‌లను పాకిస్థాన్ బయట నిర్వహించే అవకాశాలను పరిశీలించాలంటూ ట్రోఫీలో పాల్గొంటున్న పలుదేశాలు.. ఐసీసీని కోరుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.



## బాబాను ఆడుకుంటున్నారు..



న్యూఢిల్లీ: ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్పాకిస్తాన్ మ్యాచ్ కోసం క్రీడాభిమానులు ఎంతగానో ఎదురుచుశారు. అయితే ఈ మ్యాచులో పాకిస్తాన్ జట్టు విజయం సాధిస్తుందని ఐఐటీ బాబా జోస్యం చెప్పారు. కానీ ఆయన చెప్పింది మాత్రం జరగలేదు. ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. ఈ క్రమంలోనే క్రికెట్ లవర్స్ సోషల్ మీడియాలో ఐఐటీ బాబాను పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తున్నారు. ఈ క్రమంలో నెటిజన్లు పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. కాగా, దీనిపై బాబా సోషల్ మీడియాలో క్షమాపణలు చెప్పారు. భారతే గెలుస్తుందని నాకు తెలుసని పేర్కొన్నారు. ఇది చూసిన నెటిజన్లు మరి ముందే ఎందుకు చెప్పలేదు? ఫేమస్ అయ్యేందుకు ఇలా చేశారా? అని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.



## సీఎస్కే బౌలింగ్ కోచ్‌గా.. శ్రీరామ్

న్యూఢిల్లీ: భారత మాజీ క్రికెటర్ శ్రీధరన్ శ్రీరామ్‌ను చెన్నయ్ సూపర్ కింగ్స్(సీఎస్కే) అసిస్టెంట్ బౌలింగ్ కోచ్‌గా నియమించుకుంది. వచ్చే సీజన్ కోసం హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్, మైఖేల్ హస్సీ(బ్యాటింగ్ కోచ్), ఎరిక్ సిమోన్స్(బౌలింగ్ కన్సల్టెంట్)లతో కూడిన కోచింగ్ స్టాఫ్‌లో శ్రీరామ్ చేరనున్నాడు. 49 ఏళ్ల శ్రీరామ్ భారత్ తరపున 3 వన్డేలు ఆడటంతో బాటు ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(2010), ఢిల్లీ క్యాపిటల్స్(2011)లకు ప్రాతినిధ్యం వహించాడు. ఆస్ట్రేలియా జట్టుకు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా, బంగ్లాదేశ్ టీమ్ కన్సల్టెంట్‌గానూ పనిచేశాడు. సీఎస్కే జట్టులో అశ్విన్, జడేజా, శ్రేయాస్ గోపాల్, నూర్ అహ్మద్‌లతో కూడిన స్పిన్ విభాగాన్ని శ్రీరామ్ పర్యవేక్షిస్తాడు. ఐపీఎల్2025లో సీఎస్కే మార్చి 23న తొలి మ్యాచ్‌లో ముంబైతో తలపడనుంది.

## రాశీ అందాల విందు

హైదరాబాద్: 'ఊహలు గుసగుసలాడే'మూవీతో టాలీవుడ్‌కు పరిచయమై తొలి చిత్రంతోనే హిట్‌ను అందుకున్న నటి.. రాశీ ఖన్నా. తర్వాత వరుసగా బెంగాల్ టైగర్, జోరు, శివం, సుప్రీమ్ , రాజా ది గ్రేట్, హైపర్, టచ్ చేసి చూడు, తొలి ప్రేమ వంటి తెలుగు చిత్రాలతో బాటు పలు తమిళ, మలయాళ చిత్రాల్లోనూ నటించి తన కంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సాధించుకుంది. ఓ వైపు సినిమాల్లో బిజీబిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోన్న రాశి.. తరచూ తన ఫొటోలను అభిమానులతో పంచుకుంటోంది. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో.. బ్లాక్ స్టైలిష్ డ్రెస్.. గాగుల్స్‌తో ఫోజులిచ్చింది. 'ఈ డ్రెస్ బాగుంది గానీ నా మనసు అలా లేదు. ఓ క్యాప్షన్ ఇవ్వండి'అంటూ అభిమానులను కోరింది. ప్రస్తుతం ఈ బ్యూటీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.





## టాక్సిక్ టీమ్ బిగ్ ప్లాన్

హైదరాబాద్: కేజీఎఫ్ బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ తర్వాత యష్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం.. 'టాక్సిక్'. 'ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'అనే ట్యాగ్ లైన్‌తో వస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా, యష్ సొంత బ్యానర్ మాస్టర్ మైండ్ క్రియేషన్స్, కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై వెంకట్ కె నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టాక్సిక్ మూవీ పోస్టర్స్, గ్లింప్స్ ఈ మూవీపై అంచనాలు పెంచగా, ఈ మూవీని కన్నడతో బాటు ఇంగ్లీష్ లోనూ చిత్రీకరిస్తున్నామని మూవీ టీమ్ తాజాగా అప్‌డేట్ ఇచ్చింది. అలాగే, ఈ మూవీని హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లోనూ డబ్బింగ్ చేయనున్నట్లు టీమ్ ప్రకటించారు. 1970ల నాటి గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా కథ ఉండబోతున్నట్లు టాక్.

## మోస్ట్ వైలెంట్‌గా నాని మూవీ టీజర్

హైదరాబాద్: నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో బ్లాక్‌బస్టర్ మూవీ 'హిట్' సీక్వెల్‌లో మూడవదిగా తెరకెక్కిన చిత్రం.. 'హిట్: ది థర్డ్ కేస్'. ఈ మూవీలో నాని 'అర్జున్ సర్కార్' అనే పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. కాగా, సోమవారం నాని బర్త్‌డే సందర్భంగా మూవీ టీమ్.. హిట్3 టీజర్‌ను విడుదల చేసింది. శ్రీనగర్ నేపథ్యంలో ఈ కథ సాగనుందని టీజర్‌ను బట్టి తెలుస్తోంది. 'సార్ మీకు ప్రాబ్లమ్ లేదంటే ఒక పేరు చెప్తా.. అర్జున్ సర్కార్' అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్ మూవీపై మరింత హైప్‌ను పెంచుతోంది. హీరో నాని సొంత బ్యానర్ వాల్ పోస్టర్ సినిమాతో కలిసి యూనిమస్ ప్రొడక్షన్స్‌పై ప్రశాంతి తిపిర్నేని ఈ మూవీని నిర్మిస్తున్నారు. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, వేసవి కానుకగా మే 1న ఈ సినిమా రిలీజ్ కానుంది.



## డిప్యూటీ సీఎం.. డాన్స్ చూశారా?

హైదరాబాద్: పవన్ స్టార్ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీ.. హరిహర వీరమల్లు మూవీలో నుంచి సోమవారం రెండో పాట విడుదలైంది. 'కొల్లగొట్టినాదిరో.. నా గుండె కొల్లగొట్టినాదిరో'అంటూ సాగే ఈ పాటను ఒకేసారి 5 భాషల్లో మూవీటీమ్ రిలీజ్ చేసింది. తెలుగులో ఈ పాటను రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ, రమ్య బెహరా, యామిని పాడగా, పవన్.. నిధి అగర్వాల్, పూజిత, అనసూయలతో కలిసి అదిరిపోయేలా స్టెప్పులు వేశారు. రెండు భాగాలున్న రానున్న ఈ చిత్రపు తొలి భాగం మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఏఎమ్ రత్నం నిర్మిస్తున్న ఈ మూవీకి కీరవాణి స్వరాలు సమకూర్చగా, గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ఈ మూవీ తాలూకూ ఇప్పటికే రిలీజైన 2 టీజర్లు, తాజాగా రిలీజైన పాట సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది.

